Reg. No. 1118.

విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316466

Founder ; K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 17-5-1945 No. 38

జపాన్ యుద్ధం ఆఖరు దశలు

తూర్పు యుద్ధంలో నూ పాల్గొనమని రష్యాకు చైనా పత్రికల విజ్ఞప్తి

దక్షిణబర్మాలో శత్రుసేనలస్థితి నానాటికీ విషమిస్తూ ఉన్నది

ధర్మకర్తృత్వ పద్ధతిపై ఫ్రిస్కోలో తర్జనభర్జనలు

అగ్రరాజ్యాలలో తీవ్ర అభిప్రాయభేదాలు

కస్తూరిబాయి నిధి ధర్మకర్తల సంఘము

వైద్య సలహా బోర్డు నిర్ణయములు

మాండేటరీ రాజ్యాలు: క్రాన్‌బోర్న్ ప్రతికూలం

ఆర్థికసంఘ ప్రాధాన్యం

ద. ఆఫ్రికాప్రాతికూల్యం

2 వ పేజీ చూడుము

ఇంగ్లీషు ఎగుమతులు తప్పవు

టయిమ్సుపత్రికాభిప్రాయం

లండను, మే 15 : క్యూషూ దీవులలోని జపాను విమాన లక్ష్యాలపై నిన్న జరిగిన దాడిలో 668 మిత్ర విమానాలు పాల్గొన్నాయనీ, నష్టం చాలా స్వల్పం అని జపాను వార్తాసంస్థ ప్రకటించింది.

దక్షిణబర్మాలో

చైనా జాతీయ అసెంబ్లీ సమావేశం

అసాధారణమైన పెద్ద వజ్రం

జపానుపై ఉధృత విమాన దాడులకు సన్నాహాలు

జపాన్ యుద్ధం ముగింపు దగ్గరపడింది

ఇండియాలోని ఆస్ట్రేలియా హైకమీషనరు ఉద్దేశం

2 వ పేజీ చూడుము

నాయకత్రయ సమావేశం

ట్రూమన్ ప్రకటన

నాయకత్రయ సమావేశం స్టాలినుపై ఆధారపడి ఉంది

బర్లిన్ సమీపంలో జరుగవచ్చు

ప్రాచ్య సమస్యలను చర్చించాలి

కామన్సులో చర్చిల్‌కు ప్రశ్నలు

ట్రీస్టీని ఆక్రమించమని ఇటలీకి మిత్రరాజ్య ఉత్తర్వు

ప్రధాని సినార్ బోనోమి ప్రకటన

బొనోమీకి విజ్ఞప్తి

ఉభయుల వాదన

లండనులో ఆదుర్దా

ఇంకా ఉత్తర్వు పంపలేదు

యుగోస్లావ్ వైఖరి

... (15) సమావేశమవుతున్నది.

భారతదేశం ఇచ్చిన అపార జ్ఞానసంపద

అమెరికాలో జెరోమ్ డేవిస్ ప్రశంస

నూతన ప్రపంచవ్యవస్థ

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ షష్ఠి
1945 సం॥ మే 17 గురువారం
శు॥ ష. సా 6-46 పుష్య రా 9-39 శే వ ఘ 6-53 కు.
శు॥ సప్తమి మే 18 శుక్రవారం
శు॥ స. సా 7-4 ఆశ్లే రా10-41 వర్జ్యం వ 10-58 మొ12-38 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ శు॥ షష్ఠి
గురువారము

భారత-సింహళములు

భారత, సింహళ ద్వీపాలకు వున్న సంబంధం ఈ నాటిది కాదు. ఈ అన్యోన్యం పౌరాణిక యుగంనించి పరంపరగా వర్ధిల్లుతూ వస్తున్నది. ఆధ్యాత్మికంగానూ, నైసర్గికంగానూ, నాగరిక విజ్ఞాన విషయాల్లోనూ భారత, సింహళాలకు నేటికీ అభేదం కనుపిస్తుంది. ఆధ్యాత్మికంగానే కాకుండా, సింహళద్వీపంయొక్క ఆర్థికసంపన్నతకు కూడా భారతీయులనేకవిధాల తోడ్పడినారు. లక్షలకొలది భారతకార్మికులు సింహళద్వీపమరిగీ, కష్టములుసహించి తమ కాయకష్టముచేత సింహళదేశాన్ని పాడిపంటలతో తులతూగేటట్లు చేశారు. ఈ విధంగా సింహళద్వీపంలో స్థిరపడిపోయిన భారతీయులు ప్రస్తుత మా దేశ జనాభాలో ఆరవవంతున్నారు. ముప్పాతిక మూడు భాగములు వీరికి సింహళమే మాతృదేశము అయినప్పటికీ సింహళములో నివసించే భారతీయులకు సింహళవాసులతోబాటు సమాన పౌరస్వత్వాలు లేవు. ఇది విచారకరము.

భారతదేశంతోబాటు సింహళం కూడా బ్రిటిషువారి పలుబడికి లోబడి వున్నది. భారతీయులవలెనే సింహళ ప్రజలు కూడా పారతంత్ర్యంనుంచి ఎప్పుడుబయటపడతామా అని ఉవ్విళ్లూరుతున్నారు. సంహళీయుల స్వాతంత్ర్య సంపాదనా ప్రయత్నాలను భారతప్రజలు ఆదినుంచీ సానుభూతితో తిలకిస్తూ వున్నారు. ఉభయ దేశములవారూ కలసి, స్వాతంత్ర్యం కోసం ప్రయత్నించేట్టయితే అచిరకాలంలోనే ఉభయులూ సంపూర్ణ స్వపరిపాలనను అనుభవించవచ్చు. స్వతంత్ర భారత, సింహళ దేశముల మధ్య నేటికంటె ఎక్కువ అన్యోన్యము, పరస్పర సహాకారములు వర్ధిల్లటానికి అవకాశమున్నది. సింహళ నాయకులు కొందరు సూచించినట్టు భారతసమాఖ్యలో సింహళమొక స్వతంత్రరాజ్యముగా విలసిల్లటమూ దుర్లభం కాదు. ఇన్నివిధాల అన్యోన్యసంబంధం కలిగివుండి, ఇకముందు పరస్పరాశ్రయముతో పెంపొందవలసి వున్నప్పుడు, ఇండియా సింహళముల మధ్య నేడు ఏర్పడిన చిన్నచిన్న సమస్యలను సమరసంగా పరిష్కరించుకోవటం ఉభయదేశాలకూ క్షేమకరము.

సింహళ భారతీయుల తరఫున సింహళక్షేత్ర భారత కాంగ్రెసువారు కోరిన కోర్కెలు సహేతుకమైనవి. ఇకముందు భారతదేశం నుంచి సింహళానికి వలసపోవు వారి విషయమై సింహళప్రభుత్వం తమ యిచ్చవచ్చిన నిబంధనలను వర్తింపచేయవచ్చు. కాని, ఇదివరకెన్నడో ఆ దేశమేగి అచటనే నివాసము లేర్పరచుకొన్న వారికి మాత్రం సమాన హక్కులను నిరాకరించడం ఎంతమాత్రమూ న్యాయసమ్మతంకాదు. సరిసమానమైన రాజకీయ, పౌరహక్కులనుభవించ గలరను వాగ్దానంపైన ఏనాడో వీరు సింహళానికి వెళ్లినవారు. ఆ దేశాభివృద్ధికనేక విధముల పాటుబడినవారు. అట్టివారిని నేడు 'మీగతి మీరు చూచుకోండి' అనడం భావ్యం కాదు. సింహళ ద్వీప స్వాతంత్ర్యోద్యమానికి భారతీయులు సాయపడటంఎంత అవసరమో, సింహళ భారతీయులకు 'సమాన పౌరహక్కులను, తగిన సంరక్షణలను యివ్వటం సింహళులకు అంతన్యాయము. ఉభయ దేశముల రాజకీయవేత్తలు తమతమ ప్రజలలో ఈ సద్భావాన్ని వర్ధిల్లజేసి, స్వతంత్ర సింహళ, భారతసమాఖ్యకు పునాదులు వేయగలరని ఆశిస్తున్నాము.

ఉపాధ్యాయ సన్మానం

ఒంగోలు, మే 11: నిన్న శ్రీ వి. యస్. ప్రసాదరావుగారికి ప్రసాదరావు సంఘమువారు సన్మానమొనరిరి. ఉదయం మిషన్ స్కూలులోను సాయంత్రము గన్నమెంటు ట్రయినింగు స్కూలులో అల్పాహారవిందు దొసగబడెను. తరువాత మున్సిపల్ హైస్కూలులో బహిరంగ సభజరిగెను. శ్రీయుత యస్. వి. కృష్ణారావుగారు (బుచ్చిరెడ్డిపాలెం హైస్కూలు హెడ్ మాస్టరు) అధ్యక్షతవహించిరి.

వీరు మొదట స్థానిక మిషన్ హైస్కూలులో ఉపాధ్యాయులుగానుండి శ్లాఘ్యత నొందిరి. పిదప పురపాలకోన్నత పాఠశాలను జననమాదిగా సాకి ఉన్నతస్థితి కలిగించి సుప్రఖ్యాతి మొనర్చిరి. విద్యయందు వలెనే వ్యాయామక్రీడలయందు కూడా ప్రత్యేకశ్రద్ధవహించి పాఠశాలకు పేరుతెచ్చినారు. కార్యదీక్ష, నిర్భయత్వము, క్రమశిక్షణము, నిరంతరకృషి, [illegible]

[illegible]

అచ్చుపనివారల సమ్మె

కర్నూలు, మే 8: [illegible]

ఉపాధ్యాయసమ్మె

నెల్లూరు, మే 10: [illegible]

పెరోలుపై విముక్తి

[illegible]

నిర్మాణకార్యక్రమ శిక్షణా శిబిర నివేదిక

విశాఖాశ్రమము, మే 8: నిర్మాణ కార్యక్రమ ప్రచారకులకై ఫిబ్రవరి 13 న తపస్వి శ్రీ ఆచార్య భన్సాలీగారు శిబిరమును తెరిచారు. ఆ ఉదయము సర్కారువారు నిషేధపుటుత్తరువుల దండోరా వేయించారు. కాని ఆ ఉత్తరువులు ఆశ్రమమునకు వర్తించవనిచెప్పనైనది.

ఇచ్చట 21 మంది ఉపాధ్యాయులు బోధించారు.

ప్రచారకులు యీ క్రింది విషయములలో తర్ఫీదునొందిరి. (1) ఏకుట; తునాయి; వడుకుట-యీ విషయము ముఖ్యము చేయబడెను. ప్రతిరోజు 8 గంటలు యిందు క్రింద వినియోగమయ్యెను. (2) సూర్య నమస్కారములు, ఆసనములు, ఖాతి, మాలీసు, యివి భౌతిక, ఆధ్యాత్మిక దృష్టితో జరుపబడెను. (3) భజనావళి, ధర్మజిజ్ఞాస పుస్తకాల్పుటస్తే నేర్పబడెను. (4) గాంధీసూత్రములు, మహాత్ముని, రాజేంద్రబాబు నిర్మాణకార్యక్రమమును గూర్చి వ్రాసిన కరపత్రములు, సత్యాగ్రహచరిత్రలు, హిందీసంభాషణ, గాంధీతత్వబోధనానుష్ఠానములకై చెప్పబడెను. (5) ఆంధ్రదేశచరిత్ర, భారతదేశ చరిత్ర, లోకచరిత్ర సంగ్రహము, లోకస్థితిగతుల సంగ్రహము, సహకారోద్యమము, ప్రపంచస్వాతంత్ర్యోద్యమములు, నాజీ, ఫాసిస్టు, సోవియట్ సిద్ధాంత తారతమ్యములు, సామ్రాజ్యవాద, ధనవాద సిద్ధాంతములు, పత్రోజనవిద్య, జాతీయగీతములు మొదలగునవి శాస్త్రజ్ఞానమునకై చెప్పబడెను. (6) ఆయుర్వేద ప్రథమ చికిత్స, ప్రకృతిచికిత్స మొదలగునవి శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధికి తెలుపబడెను. ప్రతి ఆదివారము చుట్టుప్రక్కల గ్రామములకు పోయి గ్రామ పరిచయము నొందిరి.

ఇందులో చేరిన ప్రచారకులలో చాలమంది సూర్యనమస్కారములు, ఆసనములు, ఖాతి, మర్దనములలో కుశలులైరి. తునాయి, యేకుట, వడుకుటలలో కూడ యింత స్వల్పకాలములోనే మంచి అభివృద్ధి కన్పడెను. తక్లీమీద ఘంటకు 92 గజములు, ధనుస్తక్లీమీద 304 గజములు, పెట్టె రాట్నము మీద గంటకు 336 గజములు కొందరు వడుక గలిగిరి. [illegible] తునాయి, యేకుట, [illegible] కాలమునందే [illegible] హిందీలో సంభాషణలో నేర్పరితనము సంపాదించిరి. [illegible]

[illegible]

ధర్మకర్తృత్వం

(1-వ పేజీ తరువాయి)

దనీ, ప్రభుత్వాలు చేసిన మనం దృష్టిలో వుంచుకోవాలి. ఇదివరకువుండే పరిపాలనను ఏర్పాటు చేసినప్పుడుకూడా ఈఅంశాన్ని గమనించాడు. భిన్న భిన్నంగా వున్న ప్రజలందరికీ ఏకైక నియమాన్ని, నిబంధనను వర్తింపజేయడం భావ్యంకాదు. ప్రతిప్రాంతీసమస్యను ఆప్రాంతీయ పరిస్థితులను గమనించి పరిష్కరించడం అవసరం. నైరుతిఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్ లో ఒక భాగంగా విలీనం చేసి పరిపాలన సాగించడమవుతున్నది. నైఋతి ఆఫ్రికా ప్రభుత్వం బడ్జెటును సరిపెట్టడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఎన్నోసార్లు ఋణం ఇచ్చింది. ఈసౌకర్యాలు లేకపోయినట్లయితే, నైఋతి ఆఫ్రికా తన వ్యవహారాలను స్వయంగా నడుపుకోలేదు. మాండేటరీ పరిపాలనా విధానంలోని షరతులను దక్షిణాఫ్రికా ప్రభుత్వంవారి అంగీకారం లేకుండా మార్చటాన్ని వాగ్దానభంగంగా పరిగణించవలసివస్తుంది. రాజకీయంగా ఒక విచిత్రమైనఅనిశ్చయస్థితిఏర్పడుతుంది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన బాధ్యతలు నిర్వహించడానికే భంగం ఏర్పడుతుంది.

కొన్ని మాండేటరీ ప్రాంతాలపై అంతర్జాతీయ సంస్థ పరిపాలన సాగించాలని చైనా చేసిన ప్రతిపాదనను ఆచరణలో పెడితే, చిక్కులు ఏర్పడుతుంది."

మాస్కోలో మోలటోవ్

సోవియటు విదేశాంగమంత్రి మోలటోవ్ శాన్ ఫ్రాన్సిస్కో నుంచి మాస్కో చేరాడని మాస్కో రేడియో ప్రకటిస్తున్నది.

కెనడా ప్రధాని మెకంజీకింగు 15-వ తేదీ మధ్యాహ్నం శాన్ ఫ్రాన్సిస్కో నుంచి అట్టావాకు బయలుదేరి వెళ్లాడు. కెనడియన్ పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇతడు వెళ్లిపోతున్నాడు. కెనడా రాయబారవర్గానికి సెనెటర్ కింగ్ అధ్యక్షత్వం వహిస్తాడు. ఫ్రిస్కో సమావేశ ఫలితమూస్తే సభ జయప్రదమయేటట్లే కనిపిస్తున్నదని మెకంజీకింగ్ తెలుపుతున్నాడు.

సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ బ్రిటనులో కొన్ని రోజులువుండి ఇటలీ వెళ్లి అక్కడ వున్న భారతీయ సేనలను చూస్తాడు.

సైన్యోద్వాసన సమస్యలలో ఆరితేరినవాడైన బ్రిగేడియర్ జనరల్ భ్రాంకులో సర్ నూన్ వాషింగ్టనులో చర్చించాడు.

అగ్రరాజ్యాలలో అభిప్రాయభేదాలు

శాన్ ఫ్రాన్సిస్కో, మే 15: అగ్రరాజ్యాలలో తీవ్రాభిప్రాయ భేదాలు అంకురించి, క్రమేపీ అభివృద్ధి చెందుతూ ఉన్నవి. ధర్మకర్తృత్వపద్ధతి విషయంలో రష్యా, చైనాల ధోరణి బ్రిటిషు అమెరికాలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఏదో విధంగా ఈక్లిష్ట పరిస్థితిని అధిగమించాలని అగ్రరాజ్యాల ఐదుగురు ప్రతినిధులూ మళ్లా సమావేశమైనారు. ఈసమావేశంలో ధర్మకర్తృత్వ వ్యవహారాల్లో అమెరికా నిపుణుడు స్టాసెన్ రష్యావారి "స్వాతంత్ర్యం" వాదనను తీవ్రంగా విమర్శించినాడు. స్వాతంత్ర్యం అనగా స్వపరిపాలన అంటే అనుకూలంగావుంటుందని బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధి అభిప్రాయం.

అందరికీ సమాధానకరంగా వుండే పరిష్కారం తయారుకాగల ఆశలు ఇంకా పూర్తిగా అంతరించిపోలేదు.

స్టాసెన్ (అమెరికా)అగ్రరాజ్య ప్రతినిధులసభలో "ఈ అసెంబ్లీ సభ్యులుగా ఉన్న దేశాలపై ధర్మకర్తృత్వం వహించడానికి అనుకూలమైన రాజ్యంగా భావించబడడానికి వీలులేదని" ప్రకటించి అందర్నీ కంగారు పెట్టినారు.

ఫ్రాన్సును జవ్వెంటనే సెక్యూరిటీ కౌన్సిల్లో బ్రిటన్ అమెరికా, రష్యా, చైనాలతోబాటు స్థానముండాలని తీర్మానింపబడింది.

బాలులకు ఆటస్థలం

గుంటూరు, మే 8: శ్రీ రాఘవేంద్ర విద్యాలయం నాలుగవ వార్షికోత్సవం రా. బ. శ్రీ వెల్లాల బాలయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగింది. ఆర్. వి. ఎస్. రాజుగారు ఉపన్యసించారు. అరండల్ పేటలోని మ్యునిసిపల్ ఖాళీస్థలాన్ని బాలుల ఆటస్థలంగా యివ్వాలని బాలయ్యగారిని కోరారు. బాలయ్యగారు అలాగే చేస్తామన్నారు.

ప్రాథమికవిద్య గ్రాంటు

మద్రాసు ప్రభుత్వంవారు 1921 వ సంవత్సరం తరువాత స్థాపింపబడిన ఎలిమెంటరి పాఠశాలలన్నింటికి అదనపు గ్రాంటు యివ్వ వీలును విద్యాశాఖ డైరక్టరు తయారుచేసిన ఆలోచించినారు. దీని ప్రకారం స్థానిక సంస్థలకు కార్పొరేషనుకి ఇవ్వబడును. కార్పొరేషనుకి మొత్తం రూ 31,380 పదకొండు నెలవాయిదాలలో వచ్చును.

ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

బి. ఏ.

1-వ భాగం ఇంగ్లీషు భాష, సాహిత్యము

రెండో శ్రేణి: 74 344 452 455 461.

మూడో శ్రేణి: 1 2 3 4 5 7 8 9 12 13 14 15 16 21 23 29 30 32 33 35 37 38 40 41 42 43 53 54 55 56 57 58 61 62 64 65 66 67 68 75 77 78 79 80 81 83 87 88 89 94 95 96 97 98 100 101 102 103 104 105 106 108 109 110 112 113 114 115 116 117 127 128 130 132 133 134 135 137 138 142 143 146 150 154 156 159 160 165 177 178 179 180 181 182 183 184 185 186 187 190 191 192 201 205 206 208 216 217 219 220 221 222 224 225 227 228 229 230 231 232 234 237 239 240 241 242 255 256 257 258 261 162 264 266 272 273 274 276 277 279 280 281 282 295 296 298 299 301 302 304 305 306 307 308 310 311 312 314 315 316 317 319 321 322 323 324 325 326 327 328 334 335 336 337 338 339 340 341 342 343 353 354 355 366 373 377 379 380 381 387 388 389 390 393 394 397 403 423 424 425 426 427 428 429 430 432 435 437 447 449 450 451 457 458 459 460 462 463 464 465 466 467 468 471 472 474 475 476 479 482 483 484 485 486 487 488 489 491 492 510 511 513 515 518 521 522 524 525 535 536 537 538 539 540 542 543 544 545 546 547 548 550 551 552 554 555 556 557 565 568 569 571 574 584 589 590 592 593 594 595 596 602 606 608 609 612 613 614 616 618 620 621 622 623 624 626 628 629 630 633 649 651 652 653 654 655 656 657 660 662 664 665 674 676 685 686.

111, 162 నెంబర్ల అభ్యర్థుల ఫలితాలు రద్దుచేసి రెండేళ్ళ పర్యంతం బహిష్కరించబడినవి. 658, 661 అభ్యర్థుల ఫలితాలు ప్రస్తుతం నిలుపబడినవి.

2 వ భాగం—రెండో భాష

ఒకటో శ్రేణి: 2 128 358 535 536 568 589.

రెండో శ్రేణి: 1 6 13 23 26 33 53 56 65 75 177 181 204 216 279 280 295 325 447 461 474 492 612.

మూడో శ్రేణి: 3 4 5 7 8 11 12 14 15 16 17 18 20 21 22 27 28 29 31 32 36 37 39 40 41 61 62 63 64 67 74 76 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 94 96 97 98 99 100 101 102 103 104 105 106 109 110 112 113 114 115 116 117 120 127 129 130 131 132 133 135 136 137 138 142 147 170 173 174 175 176 178 180 182 183 184 185 186 187 188 190 191 192 205 206 207 208 209 215 218 219 221 222 224 227 228 229 230 231 232 233 235 236 237 238 239 241 242 254 255 256 257 258 259 260 261 262 266 272 274 275 276 277 278 298 299 300 301 305 307 308 310 311 312 313 314 319 320 322 327 331 336 337 338 339 340 342 343 344 354 358 359 360 409 411 418 419 420 421 423 424 425 426 428 429 431 432 433 435 437 438 449 450 452 453 455 457 459 460 462 463 465 466 467 468 469 471 472 473 475 477 478 479 482 483 484 485 486 487 488 489 494 501 507 538 539 542 543 544 545 546 549 550 551 554 555 556 557 569 590 593 594 598 603 614 615 621 622 623 624 625 626 629 653 657 660 662 664 665 666 673 674 675 676 681 688 691 692.

111 వ అభ్యర్థి ఫలితం రద్దుచేయబడినది. రెండేళ్లు బహిష్కరించబడినది. 658, 661 వ అభ్యర్థుల ఫలితాలు ప్రస్తుతం నిలుపబడినది.

3 వ భాగం - ఆప్షనల్ గ్రూప్
(1) గణితం

ఒకటో శ్రేణి: 1 7 18 29 37 177 424 429 437.

రెండో శ్రేణి: 41 183 192 430 432 589 590.

మూడో శ్రేణి: 2 3 4 5 6 8 9 10 12 15 16 17 20 21 23 25 32 33 35 36 48 50 52 178 180 181 182 184 185 423 425 427 431 435 438 539 592 593 595.

గ్రూప్ 2-ఏ ఫిజిక్స్ (మెయిన్) కెమిస్ట్రీ లేక గణితం (సబ్సిడియరీ)

2 వ తరగతి:—204 208.

3 వ తరగతి:—205 210 604 605.

గ్రూప్ (2 బి.) కెమిస్ట్రీ (మెయిన్) ఫిజిక్స్ (సబ్సిడియరీ)

1 వ తరగతి:— 227 229 241 242.

2 వ తరగతి:— 217 220 231 232 618.

3 వ తరగతి:— 215 216 218 221 222 223 224 225 228 235 236 237 238 239 240 243 244 245 247 249 250 252 253 532 605 612 613 614 621 622 624 625 629 633 638 641 643 645. 639 వ అభ్యర్థి ఫలితం తరువాత తెలుపబడును.

గ్రూప్ 3-ఏ. ఫిలాసఫీ.

ఒకటో తరగతి: 255 262 264 265.

రెండో తరగతి: 53 254 257 261.

మూడో తరగతి: 54 55 258 259 260 263 267 270 447.

గ్రూప్ 4 హిస్టరీ (మెయిన్) ఎకనమిక్స్

రెండో తరగతి: 57 58 64 65 274 279 280 289 291.

మూడో తరగతి: 59 60 63 67 68 72 273 275 278 281 282 285 283 286 290 292 293 294 448 534.

56 61 272 వ అభ్యర్థుల ఫలితాలు తరువాత తెలుపబడును.

గ్రూప్ 5 హిస్టరీ ఎకనమిక్స్ (మెయిన్) తరవాత తెలుపబడును.

గ్రూప్ 6 ఇంగ్లీషుభాషా భాషలు

రెండో తరగతి: 344.

మూడో తరగతి: 127 128 130 132 133 135 137 138 140 141 334 335 337 339 340 341 342 343 318 497 565 674 676 679.

గ్రూప్ 7 సంగీతం.

మూడో తరగతి: 142 మాత్రము.

బి. యస్. సి.

1 వ భాగం ఇంగ్లీషు

9 52 53 54 55 56 57 59 60 61 62 63 64 65 66 67 68 70 71 72 74 75 77 78 79 81 83 86 166 167 171 173 174 175 176 179 180 183 185 188 189 190 191 193 194 195 196 197 198 201 202 204 205 206 210 213 214 215 217 221 225 226 227 228 229 233 234 235 238 239 282 283 284 285 286 288 289 291 294 295 297 300 301 302 304 305 306 307 308 310 311 312 315 317 321 326 387 389 390 391 394 399 400 402 403 404 405 407 408 409 410 411 412 413 415 416 417 418 421 422 424 425 426 427 428 430 431 432 433 434 438 442 443 441 444 450 451 452 453 454.

2 భాగం ఆప్షనల్స్

1 వ తరగతి: 35 46 47 85 92 94 116 131 137 163 253 255 258 259 264 271 272 273 275 278 279 318 375 376 379 381.

2 వ తరగతి: 3 9 13 14 15 17 18 31 32 33 34 37 45 83 90 93 95 97 104 111 114 122 123 125 126 129 136 157 158 160 165 242 243 254 260 261 262 274 276 277 319 329 337 341 348 364 369 373.

మూడవ తరగతి: 1 4 6 7 8 11 12 15 19 21 22 23 24 25 26 27 28 30 35 38 40 41 42 43 44 87 88 89 96 100 105 107 109 113 118 119 134 150 159 161 241 256 265 321 325 350 356 359 351 354 355 356 360 361 367 371 372 382 384.

2-వ భాగం—ఏ.

84 91 101 102 106 132 244 270 251 252 263 268 281 357 359 377.

2-వ భాగం—బి.

10 48 49 50 51 93 115 117 153 245 246 249 280 323 333 344 358 363.

152 164-వ అభ్యర్థుల ఫలితాలు తరవాత తెలుపబడును.

మద్రాసు విశ్వవిద్యాలయం

బి. యస్. సి. (అగ్రికల్చర్)

మొదటి పరీక్ష

1 to 11 13 to 22 24 25 28 29 32 to 36 38 39 42 to 53 55 56 58 to 64 66 to 69 71 72 74 to 77 79 to 81 85 to 92.

రెండవ పరీక్ష

93 to 102 104 105 to 109 111 112 114 to 122 124 127 to 140.

ఫైనల్ పరీక్ష

మొదటి తరగతి:-153 మాత్రమే.

రెండవ తరగతి:-155 నుండి 152 వరకు 154 నుండి 178 వరకు.

విజయనగర ప్రభువుల ప్రకటన

రాజమండ్రి, మే 13: విజయనగరము మహారాజావారు సింహాచలము యొక్క పంచవర్షోత్సవము శ్రీవారిని అర్చించుటను [illegible] బహిరంగసభ జరిగెను. [illegible]

జపాన్‌యుద్ధం

(1-వ పేజీ తరువాయి)

[illegible] మిత్రమండలి [illegible] ఆస్ట్రేలియా హైకమీషనర్ సర్ ఇవాన్ మాకే న్యూఢిల్లీనుంచి రేడియోలో మాట్లాడుతూ అన్నాడు.

తర్వాత అతడు, ఆస్ట్రేలియా సేనలు తారకాన్ ను ఆక్రమించుకోవడం వల్ల బోర్నియోపై దెబ్బకొట్టడానికి మిత్రమండలికి ఎటువంటి వీలు ఏర్పడిందో వివరించాడు.

త్రైరాజ్య ఒడంబడిక రద్దు

లండను, మే 15: జపాను మంత్రివర్గం ఇవ్వాళ పొద్దున సమావేశమై 1940 సెప్టెంబరు 27 న 1941 డిసెంబరు 11-న జర్మనీ, ఇటలీలతోనూ ఇతర యూరపియను రాజ్యాలతోనూ జపాను చేసుకొన్న ఒడంబడికను రద్దుచేసింది. తర్వాత విదేశాంగమంత్రి టోగో ఈ సంగతిని చక్రవర్తికి తెలియచేశాడు. జర్మనీ బేషరతుగా లొంగిపోవడంవల్లా, యూరప్ ప్రస్తుత పరిస్థితులవల్లా ఈ పని చేయవలసివచ్చిందని జపానులోని జర్మను రాయబారి డా॥ హీన్రిచ్ స్టామర్ కు కూడా తెలియచేశాడు.

నౌకాఉద్యోగులలో మార్పు

వైస్ అడ్మిరల్ టోయోడా నౌకామంత్రిగానూ, వైస్ అడ్మిరల్ ఒజావా చైనాప్రాంతంలోని జపాన్ నౌకాదళాధిపతిగానూ నియమించబడినారు.

పసిఫిక్‌లో మళ్లీ యుద్ధం రాకూడదు

లండన్, మే 16: మిత్రరాజ్యాలవారు తయారుచేసే రాజకీయ పథకాలూ సైనిక పథకాలూకూడా పసిఫిక్ లో మళ్ళీ యుద్ధంరాదని హామీ ఇవ్వాలని లండన్ 'టైమ్స్' పత్రిక సంపాదకీయం వ్రాసింది.

జపాను సైనికబలం

అడ్మిరల్ డీవిట్ రామ్సే అభిప్రాయం

వాషింగ్టన్, మే 16: జపాను కమెత్తంమీద దండే 50 నుండి 80 లక్షల సైన్యంలో నూటికి 70 పాళ్లు మంచూరియాలోను జపాను సమీప దీవులలోను ఉంచబడియున్నదని రియర్ అడ్మిరల్ డీవిట్ రామ్సేగారు అన్నారు. యుద్ధానికి సంబంధించిన ఒక ఫిల్ముకు వివరించుచుండినప్పుడు పైవిధంగా యీ ఉద్యోగి సుడివెను.

రష్యా వైఖరి

న్యూయార్కు, మే 15: రష్యా తన ఇంటిని చక్కపెట్టుకొన్న తర్వాత ఏం చేస్తుందా అన్నది ఎవరు చెప్పలేరన్నారని జనరల్ స్టిల్వెల్ అన్నాడు. జపాన్ పై యుద్ధం ప్రకటిస్తే అందులో విశేష్యం ఏమీలేదంకూడా అరిచాడు. (అ. అ. ప్రె.)

ఉత్తరరంగం ప్రారంభించాలని చైనావారి విన్నపం

చుంకింగ్, మే 18: జపాన్‌పై జరిగే యుద్ధం చైనాకో, బ్రిటన్‌కో, ఆస్ట్రేలియాకో సంబంధించింది కాదని, దురాక్రమణకు ప్రతిగా జరుగుతున్న ప్రపంచ యుద్ధమనీ, కనుక రష్యన్లు పరమోత్సాహంతో సాధించిన విజయాల చేతి చల్లారకమునుపే జపాన్ పై దండయాత్ర ప్రారంభించటం అవసరమనీ చైనాపత్రికలు విన్నపాలు ప్రకటించినవి. ఈసందర్భంలో ఈ పత్రికలు వెనుక రష్యా 'రెండవరంగం'కోసం చేసిన ఆందోళనను జ్ఞప్తికి తెచ్చినవి.

జెకోస్లావకియా యూక్రేన్‌లో స్వతంత్రప్రభుత్వం

లండన్, మే 15: జెకోస్లావకియాలో కార్పేథియన్ ప్రాంతమందలి యూక్రేన్ లో స్వతంత్ర ప్రభుత్వం స్థాపించబడెననియు, యీప్రభుత్వం సోవియటు యూనియను మిత్రత్వాన్ని ఆశించుచున్నదనియు, ప్రస్తుతం తాత్కాలికంగా మాత్రం జెకోస్లావక్ ప్రభుత్వాధికారమును అంగీకరించుచున్నదనియు జెకోస్లావకియా ప్రధాని యం. ఫిర్లింగర్ గారు చెప్పినట్లు వార్తలు తెలుపుచున్నవి. (రాయిటరు)

ఇక విజయవాడ కాని బెజవాడ కాదు

బెజవాడ, మే 16: మ్యునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో ఈ ఊరి పేరును, విజయవాడ అని మార్చుటకు తీర్మానించిరి.

వర్తకుల సెలవులు

రాజమండ్రి, మే 13: కిరాణా, సాపులు, మండువ కొట్టువారలు మొన్న శ్రీరోటరీ సత్యంగారి అధ్యక్షతను సమావేశమై ప్రతి ఆదివారము సెలవుతోబాటు ప్రతి ఆదివారము సాయంత్రము కొట్లను కట్టివేయుటకు తీర్మానించారు.

దారుణ మారణాస్త్రాలతో తృతీయ యుద్ధం?

మానవకోటినే తుడిచిపెడుతుందని హారిసన్ హెచ్చరిక

[ఇండియా ప్రెస్ సర్వీస్]

లండన్, మే 14: బ్రిటిషు జెట్ విమానశాఖామంత్రి హెర్బర్ట్ మారిసన్ ఇటీవల మాంచెస్టర్‌లో ప్రసంగిస్తూ, "తృతీయ ప్రపంచ మహాసంగ్రామంలో రకరకాల నూత్న మారణాస్త్రాలను బహు విరివిగా ఉపయోగిస్తారు." అని తెలియజేశారు. ఇంకా ఇలా కూడా అన్నారు: "జర్మనులు ప్రయోగించిన రాకెట్ ఫిరంగులకు, రెక్కలబాంబులకు (వి1-వి2-ఆయుధాలు) కొత్త పంథాలో మెరుగుచేసి ప్రయోగించడం సంభవిస్తుంది. ఇప్పుడు జరిగిన దానికంటే మహాభీకరంగా అపూర్వమైన ధ్వంసంతో మహా సంగ్రామం జరుగును. తృతీయ ప్రపంచసంగ్రామము గనుక సంభవించినట్లయితే, మానవకోటి పూర్తిగా నాశనం కావచ్చు. ఆయుద్ధం రాకుండా చేయలేకపోయినట్లయితే, మనం అత్యంతానికి అర్హులమనే చెప్పవచ్చు."

ఫ్రిస్కో సమావేశం:

ఆర్థిక సాంఘిక కమిటీ ప్రాధాన్యం

సాన్‌ఫ్రాన్సిస్కో, మే 15: నూతన ప్రపంచ శాంతిభద్రతల రక్షణ కౌన్సిలుకు ఎంతటి ప్రాధాన్యం ఉన్నదో ప్రపంచం యొక్క ఆర్థిక సాంఘిక సమస్య పరిష్కారానికి కూడా కొంతవరకు సమాన ప్రాధాన్యమే కలదనియు, అందువల్లనే లవకమిటీకి భద్రతా కౌన్సిలుకు రెండుస్థానం యిచ్చుటకు నిశ్చయమైనదని సాంఘిక ఆర్థిక వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు సర్ ఏ. రామస్వామి మొదలియారుగారు యీనాడు పత్రికా ప్రతినిధులసభలో కమిటీ అభిప్రాయం తెలియజేశారు. ప్రపంచంలో సాంఘిక ఆర్థిక సమస్యల పరిష్కారవిషయంలో డంబర్టన్ ఓక్సు సమావేశపు ఆదర్శాలవల్ల విశేషప్రయోజనం ఉండదనీ జాతిమత యిత్యాది విభేదాలు పాటించక మానవ కారుణ్యసూత్రాలపై పనిజరగవలెనే భావన [illegible] మొదలియారుగారు వివరించారు.

(రాయిటరు)

ప్రాంతీయ భద్రత

పెద్దరాజ్యాల అంగీకారం

సాన్‌ఫ్రాన్సిస్కో, మే 14: ప్రాంతీయ భద్రతను రక్షించుకునే విషయమై చాపుల్టెపెక్ శాసన మనఃపరించి, ఒకవిధమైన అంగీకారం లాటిన్ అమెరికన్ నాయకులకున, పెద్దరాజ్యాల ప్రతినిధులకున కుదిరినట్లు అధికారరీత్యా తెలియవచ్చినదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి [illegible] వ్రాస్తున్నారు.

అమెరికాలో యేచిన్నరాజ్యం మీదనైనా ఎవరైనా దురాక్రమణం సంభవిస్తే అంతర్జాతీయ భద్రతాసంఘంయొక్క ఆధికారమును కట్టి భంగం చేసుకొనా అన్ని పాన్ అమెరికన్ రాజ్యాలు సమిష్టి సర్వతీసకోటానికి అమెరికన్ రిపబ్లికన్ రాజ్యాలన్నీ మెక్సికో 8వ తేదీని చాపుల్టెపెక్ శాసనమనే ఒక ఒడంబడికను సంతకం చేశాయి.

ప్రాంతీయ భద్రతకు చాపుల్టెపెక్ విధానంలో యీ శాసనము బ్రిటను ఇంకా ఆక్షేపిస్తున్నదనియు రష్యావైఖరి కూడా యింకా స్పష్టం కాలేదనియు తక్కిన రాజ్యాలు మాత్రం కొంతవరకు సమ్మతించియున్నాయనియు వేరొక వార్త తెలుపుచున్నది.

కనపటి సమయములో గొప్ప విశేషాలేవీ ఏర్పడకపోయేట్లయితే ప్రాంతీయ శాంతిరక్షణ విషయంలో చాపుల్టెపెక్ విధానమును కూడా ఫ్రిస్కోసభవారు బహుశా యీనాడు అంగీకరించవచ్చును.

అమెరీ కుమారుడు

నాజీ పక్షపాతి

లండన్ పత్రికల విమర్శ

మే 14: ఇండియా కార్యదర్శి లియోపాల్డ్ అమెరీగారి కుమారుడు జాన్ అమెరీ ప్రముఖుడు. అనేక వ్యాపారాలు చేసి దివాలా ఎత్తి దేశాలనిదకుపోయి యుద్ధకాలంలో ఫ్రాన్సులో వుండి యుద్ధంలో జర్మనీ గెలుస్తుందని నమ్మి బ్రిటన్‌కు ప్రతికూలంగా ప్రచారం చేస్తూ వచ్చినాడు. [illegible] మిలాన్‌లో [illegible] బ్రిటిషువారికి అప్పగించి పెట్టినారు. బ్రిటిషుఅధికారి [illegible] జాన్ అమెరీ "మిరా! [illegible]" అన్నాడట.

1942లో బ్రిటన్ ఓడిపోయేదనీ, [illegible] అమెరికా గెలుస్తుందని [illegible] జర్మన్ రేడియో ద్వారా ప్రపంచానికి చాటినాడు.

హిందూ దేశమూ సింహళమూ అన్యోన్యాశ్రయాలు

సయ్యద్‌మహమ్మద్ ఉపన్యాసము

కొలంబో, మే 14: "ఇండియాతో సంబంధము లేకుండా సిలోను సిలోనుతో సంబంధము లేకుండా ఇండియాయున్నూ మండడానికి వీలులేదు." అని డాక్టరు సయ్యద్ మహమ్మదు సిలోను ఇండియన్ కాంగ్రెసువారు ఇచ్చిన తేనీటివిందు సందర్భములో చెప్పినారు. ఆ తేనీటివిందుకు స్టేటు కౌన్సిల్ నాయకుడు డి. యస్. సేనానాయకు స్వదేశాంగమంత్రి మహాశయ అర్థికకార్యదర్శి సర్ ఆలీవర్ గుణతిలక ఇండియా గవర్నమెంటు ప్రతినిధి యం. యస్. అనే మొదలయినవారు హాజరు అయినారు.

కాంగ్రెసుకు ఇండియన్ ప్రతినిధులు సమర్పించుకొను వందనాలు అర్పిస్తూ అబ్దుల్ అజీజ్ ఒకానొక సింహళీయుడు సయ్యద్ మహమ్మద్‌ను సింహళీయుడేనని చెప్పినాడట. సింహళీయులు వచ్చినవారందరూ పూర్వము బీహారునుంచే వచ్చినారనీ ఇప్పుడు సయ్యద్ మహమ్మద్ బీహారునుంచి వచ్చినాడు. కాబట్టి ఆయనయున్నూ సింహళీయుడేనని అలాగాదే అని [illegible] చెప్పినాడు.

వారికి సమాధానము చెప్పుతూ సయ్యద్ మహమ్మద్ "సింహళీయులందరూ భారతీయులు కారని గ్రహించినట్లున్నా ఉభయ దేశాలవారి ఆశయాలున్నూ ఒకటే నని వేరు వేరు కావనీ" చెప్పినాడు. ఇంకా కలిసినసుగా కూడా అన్నాడు.

స్వతంత్ర భారతదేశము తన సరిహద్దులలో అంత సన్నిహితముగా ఉన్న సింహళమును వేరేగా చూడదు. అక్కడి విదేశీయ ప్రాజాపత్యాన్ని అంగీకరించజాలదు. అవసరముగా స్వతంత్ర సింహళము ఇండియానుంచి దూరము అయిపోజాలదు. ఈ రెండు దేశములూ అనేక విధాల కట్టుబడి ఉన్నవి. ఎంతకాలము సింహళమునకు గయా - రాజగృహాల పవిత్రక్షేత్రాలుగా ఉంటవో అంతకాలమున్నూ ఈ 2 దేశాలున్నూ వేరు వేరు కాజాలవు" అని సయ్యద్ మహమ్మద్ చెప్పినాడు.

నేషనల్ క్లబ్ వార్షికోత్సవం

తెనాలి, మే 9: నిన్న నేషనల్ క్లబ్ వార్షికోత్సవ సందర్భంలో సాయంత్రం పురమందిరంలో బి. కనకసుందరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. రాష్ట్రకాంగ్రెసు ప్రముఖులు అయ్యదేవర కాళేశ్వరరావు, బెజవాడ గోపాలరెడ్డి, యన్. జి. రంగా మున్నగువారు సభకు వచ్చారు. నన్నపనేని వెంకట్రావుగారు క్లబ్ పరిస్థితులు తెలిపారు. ఆపైన కాంగ్రెస్ ప్రముఖులు నిర్మాణ కార్యక్రమ ప్రబోధం చేశారు. అమృతలూరు కలహంలో దెబ్బలుతిని ఆస్పత్రిలో కోలుకొనుచున్నవారికి సానుభూతి తెలుపుతూ ఇలాటిసంఘటనలు జరగరాదన్నారు. క్లబ్ కొత్త ఎన్నికలలో ఘంటసాల [illegible] అధ్యక్షుడుగను, [illegible] కార్యదర్శులుగను ఎన్నిక అయినారు.

పి. సుందరయ్యగారి అరెస్టు

బందరు తీసుకువెళ్లారు

బెజవాడ, మే 16: నెల్లూరు జిల్లా పుల్లంపేటలో నిన్న సాయంత్రం అరెస్టు అయిన కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారిని ఈ ఉదయం బందరు తీసుకుపోయినారు. ఈనెల మొదట్లో బందరు తాలూకా [illegible] వ్యవసాయకూలీల మహాసభలో చేసిన ఉపన్యాసానికిగాను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

హత్య

[illegible], మే 13: [illegible]పురం పెటిల్ మెంటుకు దగ్గరలో కుంటేరువద్ద పోలీసువారు ఒక శవాన్ని చూచారు. శవపంచాయతీలో ఆశవం, [illegible]పురం ఎరుకల వానిదనీ, కొంచెం పిడకలతో కొట్టబడ్డాడనీ తేలింది. పోలీసువారు [illegible]పురం నివాసులను సుగ్గని అనుమానంమీదనిన్నా అరెస్టుచేసి బాపట్ల సబ్‌జయిలుకు రిమాండు మీద పంపారు. పోలీసు ఇంకా దర్యాప్తు చేస్తున్నారు.

నేడు లండన్ పత్రికలు "బ్రిటిషు దేశద్రోహి" అంటూ [illegible] మొదటిపేజీల్లో ప్రచురించి [illegible]. ఇతని భార్య లండన్‌లో [illegible] చేస్తూవుంది. [illegible] అమెరీ [illegible] అని చెప్పుకొంటూ వున్నాడు. లండన్ పత్రికలు [illegible] ప్రచురణార్థం పత్రికలకు పంపిందట.

రాష్ట్రస్వాస్థ్యం

కలరా, మశూచి, ప్లేగు వ్యాధులవల్ల ఏప్రిల్ 28 పర్యంతం వారంలో 278 మంది రాజధానిలో మరణించారు. కలరా పశ్చిమ గోదావరిలోను ప్లేగు ముఖ్యంగా చిత్తూరు సేలం జిల్లాల్లోను ఉంది. గుంటూరు, విశాఖపట్నం తంజావూరు జిల్లాల్లో మశూచి ఉన్నది.

	సోకినవారు	చావులు
కలరా	188	101
మశూచి	781	152
ప్లేగు	14	5

కేంద్రశాసనసభ ఉప ఎన్నిక

నిడదవోలు, మే 14: కేంద్రశాసనసభకు ఉత్తర మద్రాసు నియోజకవర్గం తరఫున అభ్యర్థిగా నిలిచిన జనాబ్ ముస్తఫా మహమ్మద్ సాహెబుగారు అభ్యర్థిత్వం మానుకున్నారు. ముస్లింలీగు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉపసంహరించుకున్నారు.

మదరాసు రేడియో

మే 18 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-31; మ॥ 2-30 హేమంత ప్రేమలత. మ॥ 1-0 మహిళామండలి. మ॥ 2-10; సా॥ 7-15 టి. వి సుందరరాజన్. మ॥ 3-0; సా॥ 4-30 వి. యస్. నటేశన్. సా॥ 5-30; రా॥ 8.15 యస్. సి. పార్థసారధి (వీణ) రా॥8-0 వ్యక్తి విశ్వరూపము (తెలుగు ప్రసంగం) రా॥ 8-45 సందేశకావ్యాలు. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 6-50 రసత రంగిని. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం రా॥9.30 సీతాన్వేషణము. తెలుగులో హరికథ (శ్రీ ప్రయాగ సంగమేశ్వరశాస్త్రి)

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-15 కే. జే. ఏ. దాషవన్. సా॥ 6-0; రా॥ 8.45 సి. వి. గోవిందస్వామిపిళ్లె (నాగస్వరం) రా॥ 10-0 రికార్డులు

మదరాసు ధరలు

మదరాసు, మే 16:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎప్పు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషీన్‌పప్పు డిల్లా ఆఫీసువెల 57-8-0 60-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 530 పౌను గంది) 1-కి చెక్కుడం 140-0-0 ఎప్పు పెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు 140-0-0 142 0-0 కొబ్బరికాయనూనె 38 పౌనుల డబ్బా 1-కి 17-4-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: కొంజీవరం కోరడాచేరి 95-0-0, 105-0-0: ఆముదము (మిల్ డెలివరి) ఎప్పు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 190-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవను 1-కి (చిల్లరధర) 50-0-0 పెట్టె బంగారు తులం 75-4-0. సీమవెండి తులము 100-కి (రెడి) 132-0-0 తులం వెండి 1-కి 1 5-6.

నూలుధరలు

మధురమిల్లు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్లు: నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0. 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం కాశారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, మే 15:

వెండి వ్యాపారం మందంగానుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటిధర	నేటి ధర
హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి
హాజరు షి. 8-8-0 షి 8-8-0.

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, మే 15:

వేరుసెనగలు కోరొమాండల్ పప్పు — ఇండియా తూర్పుకోస్తా సరుకు టన్ను 1కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	షి. 30-15-0	షి. 30-15-0

బీలో పశ్చిమకోస్తా సరుకు టన్ను 1కి నామకం

	షి. 30-15-0	షి. 30-15-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మే 15:

న్యూయార్కు దూది: మే 23.00 / 23.01 జూలై 22.77 / 22.77 అక్టోబరు 22.21 22.21 డిసెంబరు 22.07 / 22.07 జనవరి 22.04 / 22 04 మార్చి 21.95 / 21.95 మే 21.84 / 21.84 జూలై 21-62/21-62.

అక్టోబరు	—	—
మిడ్లింగ్ హాజరు		23 25
జూలై	(గరిష్ఠధర)	22.78
	(కనిష్ఠధర)	22 69

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం వెల	22 70
నిన్న ..	22 61
నేటి ముగింపు వెల	22.77
నిన్న ..	22.72

హిందూ ధర్మాదాయముల బోర్డు

మదరాసు హిందూ ధర్మాదాయముల బోర్డు అధ్యక్షులు కమీషనరుల పరిపాలనా ప్రాంతాల విభజన మే 16 నుండి అమలులోకి వచ్చెను. అధ్యక్షులు - తంజావూరు, తిరుచినాపల్లి, ద. ఆర్కాటు, నీలగిరి, రూ 50,000 ఆదాయానికి మించిన రాష్ట్రంలో దేవాలయాలన్నిని.

ఏ. ఎస్. ఎం. నాయరుగారు, ఉత్తర దక్షిణ జిల్లాలు.

బి. వి. కృష్ణారావుగారు: ప. గోదావరి, కృష్ణ, కర్నూలు, కడప, బళ్లారి, అనంతపురం, నెల్లూరు, చిత్తూరు.

టి. ఎ. సింగారవేలుగారు, విశాఖపట్నం, తూ. గోదావరి, గుంటూరు, మధుర, రామ్నాడు, టిన్నవెల్లి.

ఉత్తరాల్లో జిన్నా శైలి లేదు

మాతృభూమి సంపాదకుల బెదిరింపు

అసత్యాలూ కల్పితాలని రాజగోపాలాచారి

(స్వకీయవిలేఖరి)

మహాబలేశ్వరం, మే 1: ఇక్కడ మన స్నేహితులను కలుసుకున్నారు. వల్లభాయిపటేలు ఆరోగ్యవిషయమై ప్రభుత్వమేమి చెప్పినా ఆందోళన కలుగకతప్పదు. ఈడెన్ - విజయలక్ష్మి సంవాదాలు విలక్షణమైనవి. పాలస్తీనులో అక్కడి దేశరక్షా శాసనం రద్దయినది. వీటికంటెగాని మాతృభూమి పత్రిక బయల్పరచిన సంగతులను సరించే ఇక్కడ ఎక్కువగా అనుకుంటున్నారు. నిరుటి గాంధీ-జిన్నా సంభాషణాలను భగ్నం చేసే నిమిత్తం ఇరుపక్షములూ వ్రాసుకున్నారనే ఉత్తరాలు ఈ బొంబాయి పత్రిక ప్రచురించింది. జిన్నాగారు ఇవి అభూత కల్పనలని నిరాకరిస్తున్నారు. ఆయన నిరాకరణను అంగీకరించవలసిందేనని రాజగోపాలాచారిగారు చెబుతున్నారు. ఉత్తరాలు కల్పితాలంటున్నారు. మాతృభూమి పత్రికా సంపాదకులు ఉత్తరాల అసల్ను అసలు దస్తూరిలోనే ప్రచురిస్తామని చెబుతున్నారు. అసల్వే కల్పితాలైనపుడు వాటి ఫొటో ప్రతులు ప్రచురించి ప్రయోజనం ఏమని రాజగోపాలాచారిగారు ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాలమీద సంతకాలు జిన్నాగారివే [illegible] కొంగసంతకాలు చేసినవారికి కష్టాలు తప్పవు. అన్యథా ఏమీ ఇందువల్ల కలిసి వచ్చేది లేకపోయినా ఈ హాని తప్పదు. ఈ ఉత్తరాలు కల్పితాలైతే పత్రిక దెబ్బతింటుంది. జిన్నాగారు హిందూ పత్రికలు అని చేసే నింద. నిజమౌతుంది అని రాజగోపాలాచారిగారు ఉటంకించారు. అచ్చు వేసేవాళ్లు ఉంటే కల్పించేవాళ్లుంటారు. ఇదంతా రోత గాఉందన్నాడు. ఆచార్యులుగారు. కాని కల్పించి వ్రాయటం ఏమైనాప్పటికీ అనిపిస్తుంది. అసలీ ఉత్తరాలనేవి ఎలా వచ్చినవి. జిన్నాగారి ఇంటినుంచే బయట పడినవా? లేక స్వదేశ విదేశ ఉత్తరప్రత్యుత్తర పరిశోధకుల ద్వారా పొక్కినవా? లేక ఈ విషయాలు కొట్టివేసి, వారు ఇందుకు పూనుకున్నారా? ఉత్తరాలు నిజమనే ఊహలోనే ఈ ప్రశ్నలు. రచనాశైలి చూస్తే జిన్నాగారిని అనుకరించినట్లుంది. కొన్ని చోట్ల తెచ్చిపెట్టుకొని పొందికైనట్లున్నది. వీటివల్ల ఇవ్వాళ కొత్తగా వచ్చేదేమి? ఏమిలేదు, ఎందుకంటే గాంధీ-జిన్నా సమావేశానికి ముందు అపెరిజిన్నాల సంయోగం జరిగిందని నిరూపించవలసిన అవసరంలేదు. ఆసంపర్కం ఎప్పుడూ ఉంటునే ఉండనేది రాజకీయంగాను, చారిత్రకంగాను, నీతిపరంగాను తెల్లమౌతూనే ఉంది. కనుక జిన్నాగారు ఇలా ఉత్తరాలనేవి వ్రాయటానికి అవమర్యాదగా తెగించి ఉంటారా అనేది బాగా శంకించవలసి వస్తున్నది.

కల్పిత జిన్నా లేఖకు గాంధీ నవ్వుకున్నాడు

మహాబలేశ్వర్, మే 12: గత సంవత్సరం గాంధీ-జిన్నా సంభాషణ జరుగుటకు ముందు యిండియా కార్యదర్శియగు అమెరీకి జిన్నాగారొక లేఖ వ్రాసియుండిరని ఆరోపించి ఆలేఖను బొంబాయిలోని గుజరాతీపత్రిక యొకటి ప్రకటించినది. ఇది కేవలము అభూతకల్పన యని జిన్నాగారు ఖండించారు. జిన్నాగారు ఆలేఖలు అసత్యకల్పనలని ప్రకటించినవార్త గాంధిమహాత్మునితో చెప్పగా మహాత్మునికి పట్టరాని నవ్వు వచ్చింది. ఈవార్త విని సి. రాజగోపాలాచారిగారు యిలా అన్నారు:

"జిన్నాగారి ఖండనను ప్రమాణంగా మనం అంగీకరించాలి. ఎవరైనా ఉత్తరాలు ఎత్తుకొనిపస్తే వాటిని ప్రకటించడానికి సిద్ధపడే వార్తాపత్రికలు దొంగ ఉత్తరాలనుకూడా సృష్టిచేసి ప్రకటించి తద్వారా పత్రికలను అమ్ముకొని లాభం సంపాదించుటకుకూడా సిద్ధముగా ఉంటాయి. ఇటువంటిపనులు చాలా అసహ్యకరమైనవి."

జాతీయపతాకం వదలలేదు

గూడూరు మైకాఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి [illegible] గారు ఇలా వ్రాస్తున్నారు. 7 వ తేది ఆంధ్రపత్రికలో కమ్యూనిస్టులు కాంగ్రెసు సభలో మైకా కార్మిక మహాసభలో జాతీయజెండాను వదిలివేశారని వ్రాయబడింది. ఇది పొరబాటు. వేదికపై జాతీయజెండా కట్టబడింది. త్రివర్ణపతాకంపై సుత్తికొడవలి చిహ్నం వేసినమాత్రమే మేము అంగీకరించలేదు.

కీ॥ శే॥ బి. [illegible]మాధవరావు

బెజవాడ, మే 14: శ్రీ [illegible] మాధవరావుగారు బెజవాడలో [illegible] మరణించారు.

ఇండియాలో ప్రపంచానికి సరిపోయే మైకా

బీహారు రాష్ట్రము-నెల్లూరు జిల్లాలు ప్రసిద్ధ ప్రదేశాలు

న్యూఢిల్లీ, మే 12: మైకా పరిశ్రమకు [illegible] యునైటెడ్ స్టేట్సునకు ఈ మైకా యెక్కువగా ఎగుమతి అవుతూ ఉంది. మిత్రరాజ్యాలవారి ఆయుధ కర్మాగారాలకు బీహారులో ఉన్న మైకాగనుల నుంచిన్నీ, ఫ్యాక్టరీల నుంచిన్నీ కిందటి ఆరు సంవత్సరాలలో సంతతధారగా ఎగుమతి అవుతూ ఉంది. ఈ మైకాలో అతి సున్నితమయినది [illegible] అమెరికాకున్నూ విమానాలమీద పంపించవేసున్నారు. [illegible] కొడర్మా - గిరిడీలలో మైకా కమిషన్‌వారి ఆఫీసులు పెట్టినారు. జపాను సంపూర్ణముగా ఓడిపోయే పర్యంతమున్నూ అమెరికా సంయుక్తరాష్ట్రాలకున్నూ యునైటెడ్ కింగ్డముకున్నూ చైనాకున్నూ ఈ దేశమునుంచి ఎంత మైకా ఎగుమతి అయిందీ అంకెలు మొదలయిన వివరాలు తెలియజేయడానికి వీలులేదు. అయితే ఈ యుద్ధ సమయములో ప్రపంచానికి కావలసిన మైకాలో ఎక్కువభాగము మైకారేకులు నూటికి ఎనభైవంతులు మన ఇండియా దేశమునుంచి ఎగుమతి అయినవి. అందులో ఈ దేశపు మైకా అంత నాణ్యము అయినది మరొకటిలేదు. హిందూదేశాన్ని మినహాయిస్తే ప్రపంచములో (బ్రెజిలు రాష్ట్రము)లోనున్న దక్షిణ దేశములోనూ మైకా దొరుకుతుంది. ఈయుద్ధ సమయములో బ్రెజీలులో మైకాపరిశ్రమ బాగా పెరిగిపోయింది. ఇంకా కనడాలోనున్నూ మడగాస్కరు-అర్జెంటైను దేశాలలోనున్నూ మైకాదొరుకుతుంది. అయితే ఇండియాలో దొరికేటంత దొరకదు. 1899 వ సంవత్సరమునుంచి ఎలెక్ట్రిక్ పరిశ్రమ నిపరీతవేగముతో అభివృద్ధి అయ్యేసరికి మైకాకు అవశ్యతే ఏర్పడి ఈ పరిశ్రమయున్నూ అభివృద్ధి అయింది. 1919 వ సంవత్సరము నుంచి ఈపరిశ్రమ మరింత వేగముగా అభివృద్ధి అయింది. అదివరకటికన్నా రెండున్నర రెట్లు పెరిగిపోయింది. 1919 సంవత్సరములో 34230 హండ్రెడ్ వెయిట్ల మైకాను తీసినారు. 1938 వ సంవత్సరములో 81235 హండ్రెడ్ వెయిట్ల వరకున్నూ పెరిగిపోయింది. టన్ను యాభై రూపాయలనుంచి నాణ్యము అయిన మైకాకు మణుగు అయిదువేల రూపాయల వరకున్నూ పెరిగిపోయింది.

ఈ మైకాలో ఎక్కువభాగము బీహారు రాష్ట్రములో దొరుకుతూఉంది. అది పదిహేను వందల చతురపుమైళ్ల ప్రదేశములోఉంది. నెల్లూరుజిల్లాలోకూడా చాలా మైకా దొరుకుతుంది. రాజపుటానాలో కూడా ఉంది. యుద్ధానికి పూర్వము ఈ పరిశ్రమలో యాభైవేలు మొదలు అరవై వేలవరకున్నూ కార్మికులు పాల్గొన్నారు. వీరందరున్నూ మైకాగనులలోనూ ఫ్యాక్టరీలలోనూ పనిచేసినవారు. వీరుకాకుండా మరొక లక్షమంది మైకారేకులు ఛేదించడములో పనిచేసినట్లున్నూ తెలుస్తూఉంది.

డివెలరాపై చర్చిల్ విసుర్లు

లండన్, మే 15: గతరాత్రి బ్రిటిషు ప్రధాని చర్చిల్ తన బ్రాడ్‌కాస్టులో డివెలరాపై విసిరిన విసుర్లను హార్టిన్యూయార్క్ మైర్ పోస్టు సంపాదకీయం వ్రాసింది. చర్చిల్ భావాలనే పునశ్చరణ చేసింది.

బుధవారం ఐరిష్ శాసనసభ సమావేశమౌతుంది. డివెలరా చర్చిల్‌కు సమాధానం చెప్పుతూ ఉపన్యసింప వచ్చును. ఐరిష్ పత్రికలు ఈ ఉదయం వెలువడినవి ఏవిన్నీ వ్యాఖ్యానించలేదు.

చర్చిల్ ఐర్లెండును తెగడ నున్నాడని ముందుగానే తెలిసింది అందరికీ. తన ఉపన్యాసాన్ని చాలామంది ఐరిషు వారు వింటున్నారనే చైతన్యంతోనే చర్చిల్ ప్రసంగించాడుకూడా అని వినికిడి.

పార్లమెంటులో ప్రశ్నలు

ఇవాళ పార్లమెంట్ సమావేశమైనప్పుడు చర్చిల్‌ను, ఆయన ప్రసంగంలోని హెచ్చరికల గురించి, ప్రశ్నించవచ్చునని రాయిటర్ రాజకీయ వ్యాఖ్యాత వ్రాస్తున్నాడు.

"స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, విముక్తి, పోలీసు ప్రభుత్వాలు......" కిటికిని చర్చిల్ పోలెండ్, రుమేనియా, ఆస్ట్రియాలోని పరిస్థితులను మనస్సులో పెట్టుకొని అన్నాడని కొందరు అభిప్రాయపడుతూ వున్నారు.

మాలటోవ్‌తో గావించిన సంభాషణల వివరాలను ఈడెను తెలియచేయగానే చర్చిలు ఒక ప్రకటన చేస్తారని తెలుస్తూవుంది. లేబర్‌పార్టీ వచ్చే సోమవారము సమావేశం కాబోతుంది. సంకీర్ణ ప్రభుత్వం విషయమై నిర్ణయం జరుగుతుంది. కనుక ఈలోపుగానే చర్చిలు అభిప్రాయాలను తెలుసుకోవాలని కార్మికసభ్యులు ఆతురతతో ఉన్నారు.

వేలము నోటీసు

కోర్టాఫ్ వార్డ్సు మేనేజుమెంటులోనున్న విశాఖపట్నం జిల్లా సాలూరు యెస్టేటు యిలాకా ఫారెస్టు సేల్సు సంబంధముగా 1355 ఫసలీకి సాలూరు సంస్థానం మేనేజరు వారివలన 24-5-45 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు సాలూరులోను 27-5-45 తేదీ మధ్యాహ్నము 3 గంటలకు మక్కువ మఖాములోను వేలం వేయబడును. గాన కావలసిన వారు వచ్చి పాడవచ్చును. వివరములకు 'యెస్టేటు మేనేజరు సాలూరు' అని వ్రాయవచ్చును.

(సం) యం. ఎ. రహీం,
మేనేజరు.

వేలము నోటీసులు

శ్రీ విజయనగరం ఎస్టేటు, కోటిపల్లి తాణా మరకొబ్బరిలంకలు సరైగా ప్లాటులు కిస్తుకు 1945-వ సం॥ గం॥ మేనెల 28, 29, 30 తేదీలను కోటిపల్లి మకాంలో శ్రీ ఎస్టేటు కలెక్టరువారు బహిరంగముగా వేలాం వేయుదురు. కావలయు భోగిట్టాను కోటిపల్లి తాణా అమీనుగారికి వ్రాయవలెను.

(Sd) కే. ఎల్. అనంతరామన్,
ఐ.సి.ఎస్. ఎస్టేటు కలెక్టరు, విజయనగరము.

శ్రీ విజయనగరం ఎస్టేటులోని, చోడవరం B తాణాలోని రాజాంగ్రామంలో నున్న యీ దిగువ నుదహరించిన భూములను 1-6-45 తేదీని విజయనగరం కోటలో మధ్యాహ్నము మూడు గంటలకు ఎస్టేటు కలెక్టరువారిచే సాగు హక్కు నజరానాకు వేలం వేయబడును.

ఎస్. నెం.		విస్తీర్ణము యా. సెం.	అసెస్‌మెంటు రు.అ.పై.
279	మెట్టు	9.03	20-5-1
281	మెట్టు	0.61	1-6-6
276	పల్లం	19 10	76-6-0
		28.74	98-1-7

పలయువారు భోగట్టా తాణా కచేరీలో గాని, ఎస్టేటు కలెక్టరువారి ఆఫీసులో గాని కనుగొనవచ్చును.

(Sd) కే. ఎల్. అనంతరామన్,
ఐ.సి.ఎస్. ఎస్టేటు కలెక్టరు, విజయనగరము.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press,
7 Thambu Chetty St., Madras